News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :132 | ఖమ్మం | శుక్రవారం, జూన్ 27, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ముంచుకొస్తున్న స్థానిక పోరు నూతన ఉత్తేజంలో
# ఆశావాహులు





- గెలుపు దీమాలో అధికార పార్టీ,గ్రూపు తగాదాలతో సతమతం అవుతున్న స్థానిక నాయకత్వం
- ప్రభుత్వంపై వ్యతిరేకత కలిసొస్తుంది అనుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ
- అభ్యర్థుల వేటలో బిజెపి అగ్ర నాయకత్వం
- కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపాలనుకుంటున్న కమ్యూనిస్టులు

సీకే న్యూస్ వేములపల్లి(మిర్యాలగూడ)

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ఏడాది దాటినా కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంతో కొంతమంది మాజీ సర్పంచులు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి అని హైకోర్టు మెట్లు ఎక్కడంతో తాజాగా బుధవారం సెప్టెంబర్ 30 వ తారీకు లోపు స్థానిక ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తీర్పు ఇవ్వడంతో ఇక మిర్యాలగూడ నియోజకవర్గ గ్రామాలలో ఎన్నికల హడావిడి మొదలుకానుంది

వివరాలు 2లో..



# డ్రగ్స్ పట్టుబడితే విద్యాసంస్థలపైనా కేసులు

- స్కూళ్లు, కళాశాలల దగ్గర గంజాయి చాక్లెట్ల సంస్కృతేంటి?
- చదువులు చెప్పడంతోనే యాజమాన్యాల బాధ్యత తీరిపోదు
- పిల్లల్లో వ్యసనాలను కనిపెట్టాలి
- ఎవరైనా మాదకద్రవ్యాలతో రాష్ట్రంలోకి రావాలంటే భయపడాలి
- అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రాబోయే రోజుల్లో కళాశాలలు, పాఠశాలల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలు పట్టుబడితే యాజమాన్యాల మీద కేసులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఫీజులు వసూలు చేయడం తప్ప.. పిల్లల బాధ్యత తమది కాదని విద్యాసంస్థలు భావిస్తే కుదరదని స్పష్టం చేశారు. స్కూళ్లు, కళాశాలల దగ్గర కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్లు విక్రయించే సంస్కృతి కనిపిస్తోందని, అలాంటి వాతావరణం ఉంటే విద్యార్థులు వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదాపూర్ శిల్పకళావేదికలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. సినీ నటులు రామ్‌చరణ్, విజయ్ దేవరకొండతో కలిసి శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించిన అనంతరం సీం మాట్లాడుతూ.. "తల్లిదండ్రులు ఉద్యోగాల్లో తలమునకలై విద్యాసంస్థలపై నమ్మకంతో రూ.లక్షలు చెల్లించి పిల్లల్ని చేర్పిస్తున్నారు. పిల్లలు ఎక్కువ సమయం విద్యాసంస్థల్లోనే గడుపుతున్నారు. అందుకే చదువు చెప్పడంతోనే యాజమాన్యం బాధ్యత అయిపోదు. పిల్లల్లో వచ్చే మార్పులు, వారు ఎలాంటి వ్యసనాలకు లోనవుతున్నారో పర్యవేక్షించాల్సిన సామాజిక

వివరాలు 2లో..

## ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఏసీబీ వల
### లంచం తీసుకుంటూ ఇద్దరు అరెస్ట్!




- ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీ
- లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇద్దరు ఉద్యోగులు
- కాంట్రాక్టర్‌కు చెక్ ఇచ్చేందుకు రూ.15,000 డిమాండ్
- అకౌంట్స్ అధికారి, కంప్యూటర్ ఆపరేటర్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు

వివరాలు 2లో..

## ఇద్దరు కేంద్రమంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు?

- హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం
- కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- గుజరాత్‌కు రూ.2 లక్షల కోట్ల బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ఇచ్చారన్న కేటీఆర్
- హైదరాబాద్‌కు కనీసం మెట్రో కూడా ఇవ్వరా అని నిలదీత



హైదరాబాద్ నగరం మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్నవారు, బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వారు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ, "గుజరాత్ రాష్ట్రానికి సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును కేంద్రం మంజూరు చేసింది. మరి, హైదరాబాద్ నగరానికి అత్యంత కీలకమైన మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు అనుమతులు ఇవ్వలేరా?"

వివరాలు 2లో..

## కూటమి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించింది



- ఏపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై జగన్ ధ్వజం
- రాజ్యాంగ ఉల్లంఘనలంటూ ఆరోపణ
- ఖనిజ సంపద తాకట్టు, సంఘటిత నిధి ప్రైవేటుపరం అంటూ విమర్శలు

వివరాలు 2లో..

## వైసీపీ నేత కాకాణికి ముగిసిన కస్టడీ

- సర్వేపల్లి గ్రావెల్ అక్రమ తవ్వకాల కేసులో కాకాణి కస్టడీ
- రెండ్రోజుల కస్టడీ నేటితో పూర్తి
- సిట్ అధికారులు విచారణ
- కృష్ణపట్నం పోలీస్ స్టేషన్‌లో కొనసాగిన విచారణ ప్రక్రియ

వివరాలు 2లో..



## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

- పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం.. రూ.180 కోట్లు విడుదల
- నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సుమారు 26,519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల హర్షం



:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఓ శుభవార్త అందించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్

వివరాలు 2లో..

## తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

- స్పేస్ పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ
- 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాల నిర్దేశం



స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి నిలపడంతో పాటు, రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి... 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్

వివరాలు 2లో..

## క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ అభిప్రాయం తెలపండి

- రేషన్ డిపోల వద్ద క్యూఆర్ కోడ్ పోస్టర్ల ఏర్పాటు
- స్కాన్ చేసి సరుకులు, డీలర్లపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వొచ్చు
- 65 ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులకు ఇంటికే రేషన్ సౌకర్యం
- ఈనెల 26 నుంచే జులై నెల సరుకుల పంపిణీ ప్రారంభం
- నూతన విధానాలు వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్



రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలు

వివరాలు 2లో..

# ముంచుకొస్తున్న స్థానిక పోరు నూతన ఉత్తేజంలో ఆశావాహులు

- మొదటి పేజి తరువాయి

**గెలుపు ధీమాలో అధికార పార్టీ నాయకులు,గ్రూపు తగాదాలతో సతమతమవుతున్న స్థానిక నాయకత్వం**

మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండడం గత అసెంబ్లీ ఎన్నికలలో 50,000మెజార్టీ రావడం మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలు తమకు కలిసి వస్తాయని త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలనుకుంటున్న స్థానిక నాయకులు తాము తప్పక గెలుస్తామనే దీమాలో ఉన్నారు.అయినా కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చాలావరకు అక్కడక్కడ ఇతర పార్టీల నుండి వచ్చినవారు మరియు మొదటి నుంచి పార్టీ కోసం కష్టపడిన నాయకులకు పొసగకపోవడంతో అక్కడక్కడ గ్రూపులుగా ఏర్పడి తమ పార్టీవారే స్వంత అభ్యర్థుల ఓటమికి కారణం అవుతారని ఆందోళనలో ఉన్నారు

**ప్రభుత్వంపై వ్యతిరేకత కలిసి వస్తుంది అనుకుంటున్నా బీఆర్ఎస్ నాయకత్వం**

మిర్యాలగూడ నియోజకవర్గంలో 10సంవత్సరాలు స్థానికంగ బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే ఉండడంతో పోయినసారి స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ స్థానాలు టిఆర్ఎస్ సొంతం చేసుకుంది. 2023 ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో అక్కడక్కడ పార్టీ క్యాడర్ డీలపడింది ఐయినా కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఏ ఒక్కరు కూడా సంతోషంగ లేరని ప్రభుత్వం ప్రకటించినటువంటి సంక్షేమ పథకాలలో రైతు రుణమాఫీ కొంతమందికే చేసి మరి కొంతమందికి చేయలేదని,రైతు భరోసా కూడా చాలావరకు అందించలేదని,ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు 2500 అందిస్తామని హామీ నెరవేర్చలేదని,రాష్ట్ర వ్యాప్తంగ చదువుకునేటటువంటి ఆడబిడ్డలకు ఎలక్ట్రానిక్ స్కూటీలు ఇప్పిస్తామని హామీ ఎగవేశారని ఇలా ప్రభుత్వం నుండి అన్ని హామీలు ఫెయిల్యూర్ అయ్యాయని ఇవే రేపు జరగబోయే ఎన్నికలలో తమకు కలిసి వస్తుందని బిఆర్ఎస్ నాయకులు ధీమాలో ఉన్నారు

**అభ్యర్థుల వేటలో బిజెపి నాయకత్వం**

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగ గ్రామాలలో బిజెపి పార్టీ అంతంత మాత్రంగ ఉండడంతో స్థానికంగ గెలిసే అభ్యర్థుల కోసం స్థానిక నాయకత్వం కసరత్తు మొదలు పెట్టింది తాము కూడా అభ్యర్థులను నిలబెట్టి ప్రభుత్వంపై వ్యతిరేకతను జనాలలోకి తీసుకువెళ్లి తమ అభ్యర్థుల గెలుపునకు బాటలు వేస్తామని దీమా వ్యక్తం చేస్తున్నారు

**కార్యకర్తల్లో నూతన ఉత్తేజం తేవాలనుకుంటున్న వామపక్ష పార్టీలు**

గతంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో వామపక్ష పార్టీలు బలంగా ఉన్న మారుతున్న రాజకీయ సమీకరణాల అనుగుణంగ కొంత ప్రాబల్యం తగ్గినా కానీ గ్రామాలలో తమ పార్టీ క్యాడర్ చెక్కుచెదరలేదని తాము కూడా ప్రతి గ్రామంలో అభ్యర్థిని నిలబెట్టి ప్రభుత్వ వ్యతిరేకతను గడపగడపకు తీసుకువెళ్లి వీలైనంతవరకు అభ్యర్థులను గెలిపించుకుని కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపుతామని కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు వారి ధీమా వ్యక్తం చేశారు

# డ్రగ్స్ పట్టుబడితే విద్యాసంస్థలపైనా కేసులు

బాధ్యత విద్యాసంస్థలపై ఉంది. విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పుల్ని గమనించడానికి మానసిక నిపుణుల్ని నియమించుకోవాలి.

**గంజాయి హబ్‌గా మారితే మనం విఫలమైనట్టే..**

ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన తెలంగాణ.. డ్రగ్స్ మహమ్మారికి బలి కాకూడదు. రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల వరకూ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు బానిసలవుతుంటే చూస్తూ ఊరుకుందామా? దీన్ని నిర్మూలించడానికి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే.. మాదకద్రవ్యాల మాఫియా వెన్ను విరుస్తామని స్పష్టంగా చెప్పాను. మాదకద్రవ్యాలతో ఎవరైనా ఈ రాష్ట్ర సరిహద్దుల్లో కాలుపెట్టాలంటే భయపడేలా పనిచేయాలని పోలీసులకు ఆదేశాలిచ్చా. అవసరమైతే సరిహద్దులు దాటి వారి వెన్ను విరచాలని స్పష్టంగా చెప్పా. డ్రగ్స్ నియంత్రణ బాధ్యత కేవలం ప్రభుత్వానిది మాత్రమే కాదు. ఈ దేశాన్ని ఎదుర్కోలేమని భావించే శత్రువులు గంజాయి, డ్రగ్స్‌తో యువతను నిర్వీర్యం చేసే ప్రమాదముంది. ఒకప్పుడు భారత స్వాతంత్ర్యోద్యమం, ఆ తర్వాత యుద్ధంలో దేశ రక్షణకు ఉక్కు కవచంగా నిలిచిన పంజాబ్ యువత ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారితో పూర్తిగా నిర్వీర్యమైంది. అక్కడి కుటుంబాలు అంతులేని దుఃఖంలో మునిగిపోతున్నాయి. తెలంగాణకు అలాంటి పరిస్థితి రానివ్వకుండా అందరం అప్రమత్తమవ్వాలి. తెలంగాణ అంటే ఒక ఐటీ, ఫార్మా హబ్.. ఈ రాష్ట్రం గంజాయికి అడ్డాగా మారితే మనమంతా విఫలమైనట్లే. అందుకే మనమంతా అప్రమత్తమై పోలీసింగ్ చేసినప్పుడే వాటిని నియంత్రించగలం. పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాలకు సంబంధించి సమాచారముంటే విద్యార్థులే పోలీసులకు ఉప్పందించండి. నో డ్రగ్స్‌కు మీరే వారధులుగా మారి 1908 టోల్‌ఫ్రీ నంబరుకు చెప్పండి" అని ముఖ్యమంత్రి సూచించారు.

**చిరంజీవి వ్యసనాలకు లోను కాలేదు**

సినీ నటుడు రామ్‌చరణ్ నా కళ్ల ముందే పాఠశాలకు వెళ్లారు. ఇప్పుడు నిజమైన స్టార్‌గా చిత్రపరిశ్రమలో రాణిస్తున్నారు. ఆయన నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రం ఆస్కార్ అవార్డు పొందింది. ఆయన తండ్రి చిరంజీవి ఎంతో కష్టపడి దేశం గర్వించదగ్గ మహానటుడిగా గుర్తింపు పొందారు. 50 ఏళ్ల నిరంతర శ్రమతో ఎదిగారు. ఎన్ని కష్టాలు, అవమానాలు ఎదురైనా ఆయన కుంగిపోలేదు. భయపడి మాదకద్రవ్యాలు, వ్యసనాలకు బానిస కాలేదు. ధైర్యంగా నిలబడి రాణించారు. నటులు సినిమాల్లో పోషించే పాత్రలను కాదు.. వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి. నేను నల్లమల అడవుల నుంచి జడ్పీటీసీ సభ్యుడు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ అధ్యక్షుడు.. ఇలా ఒక్కో అడుగు వేసుకుంటూ 16 ఏళ్లలో ముఖ్యమంత్రి స్థాయికి వచ్చా. మా పాలమూరు జిల్లా నుంచి వచ్చిన నటుడు విజయ్ దేవరకొండ ఎంతో మంది ప్రజల అభిమానం పొందారు. కష్టం, నిబద్ధత లేకుండా ఈ స్థాయికి రాలేరు. అందుకే తెలంగాణ యువత ప్రపంచంతో పోటీపడాలనే ఉద్దేశంతో ఏ రాష్ట్రానికి లేని తరహాలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. రాబోయే రోజుల్లో ప్రపంచ దేశాలు క్రీడల శిక్షణ కోసం హైదరాబాద్‌కు రావాలనే రీతిలో క్రీడా విధానం తెచ్చాం. ప్రపంచంతో పోటీపడాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకురావాలని నిర్ణయించాం. క్రీడల్లో రాణించడమే కాదు.. పదేళ్లలో ట్రిలియన్ డాలర్లు, 22 ఏళ్లలో మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించాం.

**అందుకే 'ఈగల్' పేరు**

తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోను ఇకపై 'ఈగల్' (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా పిలవాలని ని

గద్ద ఆకాశంలో 20- 30 వేల అడుగుల ఎత్తులో ఎగిరినా.. నేల మీదున్న లక్ష్యాన్ని నిశితంగా గమనిస్తుంది. దాని సక్సెస్ రేటు 100 శాతం. అందుకే 'ఈగల్' అని పేరు పెట్టాం. ఈ మధ్యకాలంలో గద్దలకు యాంటీ డ్రోన్ శిక్షణ ఇస్తున్నాం. ఎక్కడైనా వీవీఐపీలు ఉన్న ప్రాంతంలో డ్రోన్‌లు ఎగరేస్తే అవి గుర్తిస్తాయి. అదే తరహాలో.. రాష్ట్రంలో ఎక్కడ గంజాయి పండించినా 'ఈగల్' విభాగం తన నిఘాతో కనిపెడుతుంది. తెలంగాణలోని 1.5 కోట్ల ఎకరాల సాగుభూముల్లో ఎక్కడ గంజాయి మొక్క పెరిగినా గుర్తిస్తుంది. సరిహద్దుల్లోకి డ్రగ్స్ రవాణాను నిశితంగా గమనిస్తుంది" అని సీఎం పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించింది: జగన్

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను గాలికొదిలేసి, రాజ్యాంగ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిధుల సమీకరణ పద్ధతులపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. 2025 జూన్ 25న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) రెండో విడత నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీలు లేదా బాండ్లు) జారీని పూర్తి చేసిందని, 9.30 శాతం అధిక వడ్డీ (కూపన్) రేటుకు రూ. 5,526 కోట్లు సమీకరించిందని జగన్ తెలిపారు. దీంతో మొత్తం బాండ్ల విలువ రూ. 9,000 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏపీ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, నోటీసులు కూడా జారీ అయ్యాయని గుర్తుచేశారు. ఈ బాండ్ల ద్వారా సమీకరించిన నిధులను ప్రభుత్వ రెవెన్యూ వ్యయాల కోసం వినియోగిస్తున్నారని స్పష్టమవుతోందని ఆయన ఆరోపించారు.

రాజ్యాంగ నిబంధనలను పూర్తిగా విస్మరించి, అపూర్వమైన రీతిలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంఘటిత నిధిని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిందని జగన్ దుయ్యబట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వారా డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు జారీ చేసి, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండానే ప్రైవేటు వ్యక్తులు రాష్ట్ర ఖజానా నుంచి నిధులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు.ఎన్‌సీడీ బాండ్లకు అదనపు హామీగా, గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అయిన ఖనిజ సంపదను కేవలం రూ. 9,000 కోట్ల బాండ్ల కోసం తాకట్టు పెట్టిందని జగన్ విమర్శించారు. రాష్ట్ర సంఘటిత నిధికి ఇలా ప్రైవేటు వ్యక్తులకు అనుమతి ఇవ్వడం, ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం చూస్తుంటే, ఈ బాండ్లు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే రాష్ట్ర అభివృద్ధి రుణాల (ఎస్‌డీఎల్) కంటే ఎక్కువ సురక్షితమైనవిగా భావించాలా? అని వ్యాఖ్యానించారు.

# వైసీపీ నేత కాకాణికి ముగిసిన కస్టడీ

సర్వేపల్లి రిజర్వాయర్‌లో జరిగిన అక్రమ గ్రావెల్ తవ్వకాలకు సంబంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండు రోజుల సిట్ కస్టడీ నేటితో ముగిసింది. ఈ సందర్భంగా సిట్ అధికారులు ఆయనను కృష్ణపట్నం పోలీస్‌స్టేషన్‌లో విచారించారు. అయితే, రెండో రోజు విచారణలోనూ ఆయన సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది.సిట్ విచారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం, అధికారులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు జిల్లా రెండో అదనపు కోర్టు ముందు హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయనను తిరిగి నెల్లూరు కారాగారానికి తరలించారు. కాగా, కస్టడీ మొదటి రోజున కూడా సిట్ అధికారులు దాదాపు 30 ప్రశ్నలు సంధించినప్పటికీ, వాటిలో ఏ ఒక్క ప్రశ్నకు కూడా కాకాణి సమాధానం చెప్పలేదని సమాచారం.గ్రావెల్ అక్రమ తవ్వకాల కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు కోసం సిట్ అధికారులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు. సిట్ డీఎస్పీ రామాంజనేయులు నేతృత్వంలోని బృందం ఈ విచారణను చేపట్టింది. రెండు రోజుల పాటు సాగిన ఈ విచారణలో కేసుకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన్ను ప్రశ్నించినట్లు తెలుస్తున్నప్పటికీ, ఆయన నుంచి ఎలాంటి స్పందన రాలేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. కస్టడీ గడువు ముగియడంతో ఆయనను తిరిగి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

# డ్రగ్స్ తీసుకున్న నటులను ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలి

తెలంగాణను మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, ఈ విషయంలో సినీ పరిశ్రమ కూడా కీలక పాత్ర పోషిస్తుందని ఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయనతో పాటు నటులు విజయ్ దేవరకొండ, రామ్ చరణ్ పాల్గొని డ్రగ్స్‌పై తమ గళం విప్పారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, యువతకు దిశానిర్దేశం చేశారు.దిల్ రాజు మాట్లాడుతూ, మలయాళ చిత్ర పరిశ్రమలో డ్రగ్స్ తీసుకున్న వారిని బహిష్కరించే నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. "అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు తేలితే, వారిని పరిశ్రమ నుంచి బహిష్కరిస్తారు. తెలంగాణ ఎఫ్‌డీసీ తరపున తెలుగు చిత్ర పరిశ్రమ తరపున నేను కోరేది ఒక్కటే. మన దగ్గర కూడా అలాంటి సంఘటనలు జరిగితే సంబంధిత వ్యక్తులను ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి బలమైన సందేశం వెళుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని చిత్ర పరిశ్రమ పెద్దలతో చర్చించి, తెలుగు సినిమాల్లో కూడా ఈ నిబంధన పాటించేలా చర్యలు తీసుకుంటామని, ఇది మనందరి కర్తవ్యమని దిల్ రాజు పేర్కొన్నారు. డ్రగ్స్ లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు అంతా ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, తాను సాధారణంగా బయటి ప్రపంచానికి దూరంగా ఉంటానని, అయితే యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ ప్రాముఖ్యతను పోలీస్ అధికారులు వివరించిన తర్వాత దీనిపై మాట్లాడటం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. "ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం చేయాల్సిన అవసరం లేదు. ఆ దేశ యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే సరిపోతుంది. కొన్ని దేశాలు మన యువతకు మత్తు పదార్థాలు అలవాటు చేసి, దేశ భవిష్యత్తును దెబ్బతీయాలని చూస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రగ్స్ జీవితాలను నాశనం చేస్తాయని, ఒక్కసారి వాటికి బానిసైతే కోలుకోవడం చాలా కష్టమని హెచ్చరించారు. స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలని, అందరూ ఆరోగ్యంగా ఉంటూ, వ్యాయామం చేస్తూ, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చే పనులు చేయాలని సూచించారు. విజయం, డబ్బు, గౌరవం లేని పనులు చేయడం అనవసరమని ఆయన అన్నారు.అనంతరం నటుడు రామ్ చరణ్ మాట్లాడుతూ, తన చిన్నతనంలో పాఠశాల తరపున ఇలాంటి అవగాహన కార్యక్రమాలకు వెళ్లేవాడినని గుర్తు చేసుకున్నారు. "ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. గతంలో కొన్ని పాఠశాలల బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి చాలా బాధపడ్డాను. అప్పుడు నేను తండ్రిని కాదు, కానీ ఇప్పుడు నేనొక తండ్రిని" అని ఆయన అన్నారు.ఒక మంచి సినిమా చేసినప్పుడు, పరీక్షల్లో మంచి మార్కులు వచ్చినప్పుడు, స్నేహితులతో ఆడుకున్నప్పుడు కలిగే ఆనందం గొప్పదని, రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ కుటుంబంతో సంతోషంగా ఉండాలని యువతకు సూచించారు. '

'మన కుటుంబంతో మొదలుపెట్టి, పాఠశాల, సమాజాన్ని బాగు చేసుకుందాం. ఈ విషయంలో పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయం. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారి డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం" అని రామ్ చరణ్ పిలుపునిచ్చారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

- మొదటి పేజి తరువాయి

బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.180.30 కోట్ల విలువైన వైద్య బిల్లుల బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

# ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం, అమెరికాను చిత్తు చేశాం

ఇజ్రాయెల్‌పై ఇరాన్ 'విజయం' సాధించిందని, అమెరికాను కూడా చావుదెబ్బ తీశామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌ను నేరుగా ప్రస్తావిం చకుండా, "మోసపూరిత జియోనిస్ట్ పాలన" అంటూ సంబోధించారు. ఈ మేరకు ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు.

"ఎంత గందరగోళం సృష్టించినా, ఎన్ని ప్రకటనలు చేసినా, జియోనిస్ట్ పాలన ఆచరణాత్మకంగా ఇస్లామిక్ రిపబ్లిక్ దెబ్బలకు చిత్తయి, నలిగిపోయింది" అని ఖమేనీ ఒక పోస్టులో పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఈ 'విజయం' పట్ల అభినందనలు అంటూ పోస్టు చేశారు.ఆ వెంటనే అమెరికాను లక్ష్యంగా చేసుకుని మరో పోస్ట్ చేశారు. "మన ప్రియమైన ఇరాన్ అమెరికా ప్రభుత్వంపై సాధించిన విజయానికి నా అభినందనలు. జియోనిస్ట్ పాలన పూర్తిగా నాశనమవుతుందని భావించిన అమెరికా ప్రభుత్వం, దానిని కాపాడేందుకే నేరుగా యుద్ధంలోకి దిగింది. కానీ ఏమీ సాధించలేకపోయింది" అని ఖమేనీ అన్నారు.గల్ఫ్‌లో మోహరించిన అమెరికా దళాలపై ఇరాన్ ప్రతీకార దాడిని కూడా ఖమేనీ ప్రస్తావించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ అమెరికా చెంప చెళ్లుమనిపించింది. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా స్థావరాల్లో ఒకటైన అల్-ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది" అని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని అమెరికా ఆస్తులపై ఇరాన్ ఎప్పుడైనా దాడి చేయగల సత్తా కలిగి ఉందని ఖమేనీ మరో పోస్టులో హెచ్చరించారు. "ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను ఇస్లామిక్ రిపబ్లిక్ చేరుకోగలగడం, అవసరమని భావించినప్పుడల్లా చర్యలు తీసుకోగలగడం ఒక ముఖ్యమైన విషయం. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్య పునరావృతం కావచ్చు. ఏదైనా దురాక్రమణ జరిగితే, శత్రువు కచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# ఇద్దరు కేంద్రమంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు?

- మొదటి పేజి తరువాయి

అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

తెలంగాణ నుంచి కేంద్ర ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారని గుర్తు చేస్తూ, వారంతా రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఎందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. వారి నిర్లక్ష్యం వల్లే హైదరాబాద్ అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతున్నాయని ఆయన ఆరోపించారు.

## ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఏసీబీ వల

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. తాజాగా, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం కలకలం రేపింది. కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లుల మంజూరు కోసం వారు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

ఆదిలాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో అకౌంట్స్ అధికారిగా పనిచేస్తున్న బట్టల రాజ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొండ్ర రవి కుమార్ ఒక కాంట్రాక్టర్ నుంచి రూ.15,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు గురువారం పట్టుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా సదరు కాంట్రాక్టర్ పూర్తి చేసిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, హైమాస్ట్ లైటింగ్ పనులకు సంబంధించి సుమారు రూ.60,00,000 మొత్తం పెండింగ్‌లో ఉంది. ఈ మొత్తంలో భాగంగా రూ.3,80,000 విలువైన చెక్కును (పాక్షిక చెల్లింపు) మంజూరు చేసి, సంతకం చేసిన కాపీని అందజేసేందుకు గాను ఈ ఇద్దరు ఉద్యోగులు లంచం డిమాండ్ చేశారు.బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, వారు పక్కా ప్రణాళికతో వల పన్నారు. గురువారం కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో రాజ్ కుమార్, రవి కుమార్‌లను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా, ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు నిర్భయంగా తమను సంప్రదించాలని అవినీతి నిరోధక శాఖ విజ్ఞప్తి చేసింది.

# క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ అభిప్రాయం తెలపండి

చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా వినియోగదారుల అభిప్రాయాలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రేషన్ డిపోల వద్ద క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

**క్యూఆర్ కోడ్‌తో నేరుగా మీ స్పందన**

రేషన్ కార్డుదారులు తమ స్మార్ట్‌ఫోన్లతో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఒక వెబ్ ఫారమ్‌లోకి ప్రవేశిస్తారని మంత్రి నాదెండ్ల వివరించారు. ఈ ఫారమ్‌లో ఆ నెల రేషన్ సరుకులు అందుకున్నారా? లేదా? సరుకుల నాణ్యత ఎలా ఉంది? తూకంలో ఏమైనా తేడాలున్నాయా? రేషన్ డీలర్ ప్రవర్తన, ఏవైనా అధిక ధరలు వసూలు చేశారా? వంటి ప్రశ్నలకు "అవును" లేదా "కాదు" అనే సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

# తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

**భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే**

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న, శ్రీ దుర్గా మాత రియల్ ఎస్టేట్ సభ్యులు




**జూన్ 27 (సీ కే న్యూస్) చేగుంట:**తూప్రాన్ పట్టణ శ్రీ దుర్గా మాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు గురువారం ఉదయం శ్రీశైలం లోని దివ్య భవ్య మహిమాన్విత పుణ్య క్షేత్రం అయిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున ఆలయం లో స్పర్శ దర్శనం చేసుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దగ్గర ఉండి ప్రత్యేక పూజలు చేయించి అత్యంత ప్రామాణికమైన శ్రీశైల మల్లన్న స్పర్శ దర్శనం చేయించి ఆలయ సంప్రదాయ పద్ధతిలో అభిషేకం హారతి అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో తూప్రాన్ మున్సిపల్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ లయన్ కుమ్మరి రమేష్, లయన్ గరిగే నర్సింగ్ రావు,తాటి విశ్వం,వడియారం నరసింహులు.ఈఓ శ్రీనివాస్ రావు గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయనం – గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం – శుక్ల పక్షం రోజు బృహస్పతివాసరే ఆర్ధ్ర నక్షత్రం అమృతకాలం – రాహుకాలంలో స్పర్శ దర్శనం చేసుకోవడం వలన వ్యాపార వృద్ధి చెంది దినదిన అభివృద్ధి చెందుతామని తెలిపారు.
సూర్యోదయం కంటే ముందు మల్లన్న దర్శనం ఎంతో మేలు చేసే గొప్ప శుభ ఫలితాలను ఇస్తుంది అని అన్నారు. సర్వేజనా సుఖినో భవంతు శుభమస్తు...అని వేదపండితులు ఆశీర్వచన ఇచ్చారని తెలిపారు.గోమాతను పూజించండి గోమాతను సంరక్షించండి అదే మన కర్తవ్యం అని తెలిపారు.

# మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

- మంత్రి తుమ్మలను సన్మానించిన దమ్మపేట రైతు నాయకులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో, దమ్మపేట మండలానికి చెందిన రైతు నాయకులు గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గండుగులపల్లి గ్రామంలోని మంత్రి నివాసానికి వచ్చిన రైతులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ శాఖకు తుమ్మల నాగేశ్వరరావు గారు మంత్రి కావడం ఎంతో ఆనందకరమని ఆయన అనుభవం, విజ్ఞానంతో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతోందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులను అర్థం చేసుకునే నేతగా ఆయన నిలుస్తున్నారు అని పేర్కొన్నారు.రైతులకు మద్దతుగా, వారి భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తున్న మంత్రి తుమ్మలపై రైతులు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి గారు రైతులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనీ,ప్రతీ రైతు ఇంటిలో ఆనందం నింపుతున్నామని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ఫలితంగా రైతులకు ఉపయోగం కలగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు

# పేరుకేమో ఆయుర్వేదిక వైద్యశాల డాక్టర్ , మరియు సిబ్బంది మాత్రం వేరే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం జరుగుతుంది.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 26.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేదిక కేంద్రాన్ని కేటాయించడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్నటువంటి డాక్టర్ సబిత , ఫార్మసిస్ట్ రేణుక, అటెండర్ అబ్దుల్ అక్రమ్ లను బోనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి డిప్యూటేషన్ పైన పంపించడం జరిగింది. ముగ్గురికి ముగ్గురు వర్కట్పల్లి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గా నమోదవుతూ వేరే మండలంలోని ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం చాలా దారుణం. వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేదిక కేంద్రానికి విచ్చేసిన రోగులకు డాక్టర్లు, సిబ్బంది లేక తెరుచుకొని డోర్లు,ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ పనిచేసే పైన తెలిపిన సిబ్బంది ఆర్ ఎం స్థాయిలో రికమండేషన్ చేయించుకొని వేరే మండలానికి డిప్టేషన్ పైన వెళ్లడం జరిగిందని సంబంధిత ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వారి ద్వారా సమాచారం తెలుసుకొని ఇట్టి విషయాన్ని బిజెపి వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోళ్ల సుదర్శన్ గారు మీడియాకు తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు పేద ప్రజలకు ఆయుర్వేదిక వైద్యం సులవతరం చేయడం కోసం ఎంపిక చేయబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆయుర్వేదిక కేంద్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇక్కడ ఉద్యోగం పొంది, వేరే మండలంలో డిప్టేషన్ పైన పనిచేయడం సరికాదని వారు మీడియా ద్వారా డిఎంహెచ్ఓ గారికి తెలియజేయడం జరిగింది. తక్షణమే డీఎంహెచ్వో గారు స్పందించి డిప్టేషన్ పైన వెళ్లి నటువంటి ఉద్యోగులను తిరిగి పోస్టింగ్ ఉన్న చోటికి పంపించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ, మరియు గ్రామ శాఖల ఆధ్వర్యంలో డీఎంహెచ్వో కార్యాలయం ముట్టడి చేస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకుంటే కలెక్టర్ కార్యాలయం ముందట ధర్నా చేస్తామని వారు పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి గారు, మాజీ మండలాధ్యక్షుడు నాగవెల్లి సుధాకర్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్ గారు, బూత్ అధ్యక్షులు రాజేశ్వర చారి, శ్రీశైలం, కార్యకర్తలు స్వామి, కుమారస్వామి, సాగర్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మండలంగా రఘునాథ పాలెం ను తీర్చిదిద్దుతాం....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి
- విద్య ద్వారానే మన పేదరికం దూరం అవుతుంది
- రఘునాథపాలెం మండలం పుఠాని తండా, సూర్య తండాలలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -26:** ఆదర్శంగా రఘునాథపాలెం మండలాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
మంత్రివర్యులు గురువారం నాడు రఘునాథపాలెం మండలం పుఠాని తండాలో ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో, సూర్య తండాలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం వరకు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుత్ పోల్స్ వేయాలని అన్నారు. జీపీ భవనానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, స్టోర్ రూమ్ తొలగించి సమావేశ మందిరం గది విస్తీర్ణం పెంచాలని మంత్రి సూచించారు.
జీపీ భవనంలో ఒక రూం ప్రత్యేకంగా రీడింగ్ రూం క్రింద కేటాయించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని, తండాలలో పూర్తి స్థాయిలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, పొలాలకు వెళ్లేందుకు కనీసం మట్టి రోడ్లు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.
రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలని, అంతర్ పంటల క్రింద కూరగాయలను సాగు చేయవచ్చని అన్నారు. రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యా సంస్థ, సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని, అవసరమైతే గిరిజనులకు మరో పాఠశాల తీసుకొని వచ్చి పిల్లలందరు చదువుకునేలా చూస్తామని అన్నారు.
మన కుటుంబంలో ఒక వ్యక్తి బాగా చదువుకొని బాగుపడితే మనం పేదరికం నుంచి బయటకు వస్తామని మంత్రి తెలిపారు. పిల్లలకు అవసరమైన విద్యా అవకాశాలను స్థానికంగా అందుబాటులో తీసుకుని వస్తున్నామని అన్నారు.
మంచుకొండలో రైతు బజార్ ఏర్పాటు చేశామని, కూరగాయలు చెడిపోకుండా ఉండేందుకు అవసరమైతే ఏసి వాహనాలు సబ్సిడీపై అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.
పెండింగ్ పనులను ఒక్కొక్కటిగా చేస్తున్నామని అన్నారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు.
కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మన గ్రామానికి రూపం గ్రామ పంచాయతీ భవనం అని, దీనిని పూర్తి చేసుకున్న గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనం పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, ఇక్కడ ఒక గదిని గ్రంథాలయం లాగా ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైన పుస్తకాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వానాకాలం వచ్చిన నేపథ్యంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి జరగకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పుఠానితండా గ్రామంలో 9 మంది, సూర్య తండా గ్రామంలో 10 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్న మోడీ పరిపాలన....



- నాడు,నేడు పాలకులకు కమ్యూనిస్టులే లక్ష్యం....
- మతతత్వ నయా ఫ్యాసిస్ట్ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాలి. సిపిఎం..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి (సాయి కౌశిక్), జూన్ 26,** 1975 సంవత్సరంలో దేశాన్ని పరిపాలిస్తున్న ఇందిరా గాంధీ నిరంకుషత్వంగా ఎమర్జెన్సీ రూపంలో ప్రజాస్వామ్యాన్ని హరించి 50 ఏళ్లు అవుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు ప్రసంగించారు. నాడు నిర్బంధాలతో, నిరంకుశత్వంతో అధికారాన్ని కాపాడుకోగలమని ఇందిరా గాంధీ భావించిందని, కమ్యూనిస్టు నాయకులను ప్రధానంగా సిపిఎం నేతలపై నిర్బంధాన్ని ప్రయోగించి జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేసిందని అన్నారు. నాడు ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమించిన ఫలితంగా 77 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఘోరమైన ఓటమి చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆనాడు ఎమర్జెన్సీకి మద్దతు పలికిన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు నేడు సంవిధాన్ హత్య దివస్ (రాజ్యాంగ హత్యా దినం) గా జూన్ 25న కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వాస్తవానికి మోడీ పాలనలో నేడు మనం చూస్తున్నది ఎమర్జెన్సీ నాటి నిరంకుశత్వపు పోకడలే అని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రచయితలు, జర్నలిస్టులు,విద్యార్థులు, రాజకీయ ప్రత్యర్థులపై 'ఉపా చట్టం-పేరుతో గొంతు నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను భయపెట్టడానికి,ఒత్తిడికి గురి చేయడానికి రాజ్యం చేతిలో ఉన్న సిఐడి,ఈడి తదితర ప్రభుత్వ సంస్థలను ఉపయోగిస్తుందని అన్నారు. ఫెడరలిజాన్ని దెబ్బతీస్తూ రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని, దేశంలో మత ఘర్షణలు సృష్టించి లౌకిక విలువలను దెబ్బతీస్తోందని అన్నారు. నాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించి నిరంకుశంగా పాలిస్తే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీని తలపించేలా రాజ్యాంగాన్ని దెబ్బతీస్తూ నిరంకుశంగా పరిపాలన చేస్తుందని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి మతతత్వ నయా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తోందని అన్నారు. నేడు బిజెపి అమలు చేస్తున్న నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి డి రామకృష్ణ సభ్యు రాంబాబు, లక్ష్మీకాంత, రాధా చిట్టెమ్మ,తదితరులు పాల్గొన్నారు..

# ఈ నెల 28,29 న జరిగే సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

**సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టి జి టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 26,**
సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతనలి జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ యందు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టి జి టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్లి పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ రాజ్యాంగం లో గిరిజనులకు కల్పించిన హక్కులు మరియు బహుజన వర్గాల అభివృద్ధికై సమానత్వం సమన్యాయం అనే నినాదంతో రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన ఉద్యమాలు చేస్తున్నదని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను పోరాడి సాధించిన రిజర్వేషన్లు ప్రభుత్వ పాలకులు యుహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ అన్ని రంగాలలో తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని స్పష్టమవుతున్నదని అన్నారు. ఇప్పటికైనా బంజారా సమాజం మేల్కొని జీవో నెం 3 విషయంలో ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు.జీవో నెం 3 కోల్పోవడం వల్ల ఎంతో మంది గిరిజన విద్యార్థులు చదువుకొని నిరుద్యోగులుగా ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా ఎన్నో సమస్యలు బంజారా జాతి ఎదుర్కొంటుంది కాబట్టి జూన్ 28 29 తేదీలలో డాన్ బాస్కో హాల్ ప్రగతి నగర్ రామంతపూర్ హైదరాబాద్ యందు జరుగు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులలో ఎంతోమంది నికార్సైన సేవాలాల్ సేన సైనికులను తయారు చేసి ఈ రాష్ట్రంలో బంజారాలకు జరుగుతున్న అన్యాయాలపై బలంగా ఉద్యమించడానికి సేవాలాల్ సేన సైనికులు శిక్షణ తీసుకుంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి జరుపల లాలు నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, అనిల్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థులు యువత మాదక,ద్రవ్యాల మత్తులో పడవద్దు.

- ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్
- విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.
- ఎస్సై స్వప్న.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 26:**ప్రపంచ మాదకదవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఏ ఎస్ పి ఛాంబర్ లో అవగాహన వాల్ పోస్టర్ లను భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాల కు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు చేశారు. ప్రజలు కూడా మాదక ద్రవ్యాలు అక్రమ అమ్మకం కొనుగోలు చేస్తున్నట్టు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిమాణాలు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది.
ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్సై స్వప్న, శ్రీ సురక్ష హాస్పిటల్ డాక్టర్ అక్కినేని లోకేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.మాదకద్రవ్యాల డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మాదకద్రవ్యాలైన గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపైన లఘు చిత్రం ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇటీవల కాలంగా యువత దుర్ వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహాలు చేయకూడదని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడిన, అమ్మిన వాడమని ప్రోత్సహించిన వారి వివరాలను తెలియజేయాలని ఆయన తెలిపారు. తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థి దశలో చక్కటి ప్రణాళిక బద్ధంగా చదువులను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు క్రమశిక్షణ విద్యార్థుల అవసరమని క్రమశిక్షణతోనే విద్యాభ్యాసం జరగాలన్నారు అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యామ్ ప్రసాద్ ,కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి,ట్రస్ట్ సభ్యులు బూరం .నవీన్ షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యాన్ని తొక్కిన పార్టీకి మాట్లాడే హక్కు లేదు

- అంబేద్కర్ ఆశయాలను బీజేపీ మాత్రమే ఆచరిస్తోంది
- ఎమర్జెన్సీ రోజున ప్రజల హక్కులను రద్దు చేసిన కాంగ్రెస్‌కి దేశం క్షమించదు
- ఒక్కసారి అయినా ఆదివాసి వ్యక్తికి సీఎం అవకాశం ఇవ్వలేదేంటి?
- తెలంగాణలో భవిష్యత్తు మార్గం బీజేపీయే.
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్




**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**"చరిత్ర లేకుండా వర్తమానం ఉండదు, వర్తమానం లేకుండా భవిష్యత్తూ ఉండదు. ప్రజాస్వామ్యం అనేది ఓటు వేయడం మాత్రమే కాదు, అది హక్కుల పరిరక్షణ. అలాంటి ప్రజాస్వామ్యాన్ని గతంలో కాంగ్రెస్ పార్టీనే తొక్కింది. దేశం మొత్తం గడ్డకట్టిన రోజున %–% జూన్ 25న %–% ప్రజల స్వేచ్ఛ రద్దయ్యింది. అలాంటి పార్టీ నాయకులు ఇప్పుడు రాజ్యాంగం గురించి మాట్లాడటం గొప్ప దురాశ" అని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా ఎంపీ ఈటెల ఖమ్మం జిల్లా పర్యటన చేశారు. ఇందులో భాగంగా ఖమ్మం వీడియోస్ కాలనీలోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

1975లో ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ గురించి ప్రస్తావిస్తూ, "అది దేశ ప్రజల గొంతు నులిమిన రోజు. ఆ రోజు దేశ రాజ్యాంగం నిలిపివేయబడింది. ఆ రోజు ప్రజలపై విచక్షణా రహిత అరెస్టులు జరిగాయి. అప్పటి పాలకులు ప్రజాస్వామ్యాన్ని కాలరాసారు. అలాంటి పార్టీకి %–% అదే కాంగ్రెస్ పార్టీకి %–% ఇప్పుడు రాజ్యాంగం మీద మాట్లాడే నైతిక హక్కే లేదు" అన్నారు.

"ఇవాళ పార్లమెంటులో, సభల్లో, సభ వెలుపల బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు వినిపించకపోతే వారికి గడవదు. కానీ అదే అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని తొక్కిన పార్టీ కాంగ్రెస్. వారు ఆ రాజ్యాంగాన్ని చూపిస్తారు ..కానీ ఆచరించరు. వారు తీసుకొచ్చిన రాజ్యాంగాన్ని తామే సస్పెండ్ చేశారు. ప్రజల హక్కులను కొట్టి పడేశారు" అని ఘాటుగా విమర్శించారు.

వర్గీకరణ, వంచన, రాజకీయ ప్రయోజనాల కోసం ఆదివాసులను వాడుకుంటూ ఒక్కసారి అయినా వారికి సీఎం పదవి ఇచ్చే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని ఈటెల అన్నారు. "అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని నిజంగా గౌరవించే వారు వర్గాల మధ్య సమానత్వాన్ని ఆచరణలో పెడతారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం మాట్లాడిన మాటలతోనే తృప్తి చెందుతుంది. మోదీ మాత్రం అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం చేస్తున్న నాయకుడు. ఆయనే నిజమైన అంబేద్కర్ ఆశయాల వారసుడు" అని వ్యాఖ్యానించారు.

"ఇప్పటికీ దేశ ప్రజలకు ఒకే ప్రశ్న. గతంలో తమను మోసగించినవారికి మరోసారి అవకాశం ఇవ్వాలా? లేక దేశ గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చిన నాయకుడికి మద్దతు ఇవ్వాలా? ఈ ప్రశ్నకు సమాధానం ప్రజలే ఇవ్వాలి. దేశానికి ప్రజాస్వామ్య పరిరక్షణ కావాలంటే బీజేపీయే సరైన మార్గం" అన్నారు ఈటెల.

రాజ్యాంగాన్ని పక్కన పెట్టి, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన నేతల పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించడం నేడు రాజకీయం హాస్యాస్పద స్థాయికి చేరిందని ఈటల వ్యాఖ్యానించారు., రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలను తమది అనిపించుకునే ప్రయత్నం చేస్తోందని, ఇందులో ప్రజల మేధస్సును అపహాస్యం చేయడం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు . "నిన్న దేశాన్ని ఎమర్జెన్సీ కఠిన పాలనలోకి నెట్టిన నేత పేరుతో నేడు సంక్షేమ పథకాలను ప్రకటించడం హాస్యాస్పదం. ప్రజలు మర్చిపోరేమో అన్న అహంకారంతో జరుగుతున్న ఈ రాజకీయ ప్రదర్శనలు మాకు సహించలేవు" అన్నారు. ప్రజల్ని జైళ్లలో నానా చిత్రహింసలు పెట్టిన నాటి పాలకురాలిని మహానీయురాలిగా ప్రాజెక్ట్ చేయాలనుకోవడం బాధాకరమని, చరిత్రకు అవమానం కలిగించడమేనని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలపై కేవలం నామపత్రం మార్చి వాటిని తమదిగా ప్రకటిస్తోందని ఈటెల ఆరోపించారు. "తాగునీటి దగ్గర నుండి ప్రజలకు అవసరమైన రహదారులు, విద్య, వైద్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని తమ ప్రభుత్వం చేసినట్లుగా ప్రజల ముందుంచుతోంది" అని వ్యాఖ్యానించారు. "వాస్తవానికి కేంద్ర పథకాలు తారతమ్యంలేకుండా, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అమలవుతున్నాయి. మోదీ ప్రభుత్వం సంక్షేమాన్ని కులం, వర్గం అనే కంటితో చూడదు. అది భారత్‌కు చెందిన ప్రతి ఒక్కరి హక్కుగా భావించి పని చేస్తోంది" అన్నారు.

కులగణన విషయంలో బీజేపీ ప్రభుత్వం దృష్టి సారించిందని, ఈ అంశంపై నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం చాలా సమగ్రమైన చర్చలకు శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. "దేశంలోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, అన్ని సామాజిక వర్గాల ఆవశ్యకతలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే విధంగా బీజేపీ ముందుకు సాగుతోంది," అని తెలిపారు.

ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వంపై నిశిత విమర్శలు చేస్తూ, ప్రజల అభివృద్ధిని హింసించేవిధంగా కాకుండా, అందరికీ సమానంగా మేలు కలిగించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని స్పష్టం చేశారు. "ఆర్భాటాలు, పేరిట ప్రకటనలు మాత్రమే కాదు, వాస్తవ వికాసమే బీజేపీ ధ్యేయం. అందుకే దేశ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం మీద నమ్మకం పెరుగుతోంది. తెలంగాణలోనూ ఇదే ధోరణి రావాలి" అని ఆశాభావం వ్యక్తం చేశారు..

ఈ మీడియా సమావేశంలో ఆయన తన ప్రసంగాన్ని ముగించుతూ, "తెలంగాణలో రాబోయే రోజులు బీజేపీకి చెందినవే కావాలని, ప్రజలు బాధ్యతతో ఆలోచించి ఈ రాష్ట్రాన్ని కూడా దేశ ప్రధాన ఉత్థాన మార్గంలోకి తేవాలని కోరుతున్నాను. బీజేపీ ప్రజాస్వామ్య పునాది మీద నిలబడిన పార్టీ. రాజ్యాంగాన్ని గౌరవించే, ఆచరిస్తూ ముందుకు పోయే శక్తి. అలాంటి శక్తికి మద్దతు ఇవ్వడం ప్రజల భవిష్యత్‌కు మేలు చేస్తుంది" అని అన్నారు.

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్,నాయకులు తాండ వినోద్ రావు, నున్నా రవి కుమార్,దేవకీ వాసుదేవరావు, గోంగూర వెంకటేశ్వర్లు, సన్నీ ఉదయ ప్రతాప్, ఇవి రమేష్,పుల్లారావు యాదవ్, గెంటేల విద్యాసాగర్,దొంగలు సత్యనారాయణ , విజయరాజు,శ్యామ్ రాథోడ్, తడుపునూరి రవీందర్, నెల్లూరు బెనర్జీ, సుదర్శన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు నివారణను విడనాడాలి

ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి




**జూన్ 26 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలో గురువారం నాడు, ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చేగుంట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను, విస్తృతంగా, ప్రచారం చేయాలని, మత్తు పదార్థాల,వినియోగం, రవాణాపై అప్రమత్తంగా, ఉంటూ నిరోధానికి సంఘటిత కృషి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, ఏఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్ షరీఫ్, రవీందర్ గౌడ్, నాయుడు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రఘుపతి, చల్ల లక్ష్మణ్, రావుల వెంకటేష్, సురేందర్, శారద, అంగన్వాడీ టీచర్లు రేణుక, పద్మ, సుగుణ, స్వర్ణలత, శ్రీవాణి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డి.ఎం.ఈ. బృందం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -26:**గురువారం ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా. నరేందర్ కుమార్, గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇందిర ఆధ్వర్యంలో డి.ఎం.ఈ. బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్ లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారని, ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సందర్శించి కళాశాల లో వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను అంతర్గత సమావేశం ద్వారా సమీక్షిస్తారు.

గురువారం డి.ఎం.ఈ. రాష్ట్ర బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది, విభాగ రూం, ఫర్నీచర్ మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది, తగినంత సిబ్బంది వున్నారా, వాటర్, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్ విషయాలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని వివరాలను కళాశాల ప్రిన్సిపాల్, బాధ్యతాయుతమైన ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించగా, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరించారు. మరిన్ని సదుపాయాల కోసం విస్తృతంగా చర్చించారు.

రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన తదితరులు వున్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ ముఖ్య సమావేశం నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు కమ్మరి వెంకటేష్




**జూన్ 26 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సమావేశం నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కమ్మరి వెంకటేశం, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న జర్నలిస్టు అందరికీ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, జర్నలిస్ట్ పిల్లలకు ప్రవేట్ కళాశాలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో మొజామిల్, అన్నం ఆంజనేయులు, కొండి శ్రీనివాస్, అన్నం మహేష్, ప్రకాష్, స్టాలిన్ నర్సింలు, సోమా ప్రవీణ్, మియాపూర్ రాజు,చౌదరి శ్రీనివాస్, సోమా వెంకటేష్,నాగార్జున, శ్రవణ్,శ్రీకాంత్,రవీందర్, రాజు,తదితరులు పాల్గొన్నారు.?

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

**జిల్లా నాయకులు ఈ తాప రాములు , చెరుకు శివయ్య గౌడ్ సమక్షంలో.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 26.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, ఈ తాప రాములు ఆధ్వర్యంలో.

ఇంజమూరి రాజమణి 44 వేల రూపాయలు చెక్కును అందేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి మండల నాయకులు ఇంజమూరి రమేష్ పోలేపల్లి బాలకృష్ణ కొమ్మ గాని జంగయ్య మొగిలి పాక ఎల్లస్వామి రాచమల్ల శంకరయ్య రాచమల్ల స్వామి రాగిరి మల్లేష్ గౌడ్ లింగాల నరసింహ ఈతప సత్తయ్య వేముల నరసింహ బట్టు నరసింహ బొక్క కృష్ణారెడ్డి మంగ మల్లయ్య కుక్కల స్వామి లక్ష్మయ్య సత్యనారాయణ గౌడ్ రాములు అశోక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు సేవలు అమోగం.

- ప్రశంస పత్రాన్ని అందజేసిన ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,**భద్రాద్రి జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యావిధాన పర్యవేక్షణ, కళాశాలల మెరుగైన నిర్వహణ, మంచి ఉత్తీర్ణతా శాతానికి కృషి చేసినందుకు గాను జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వర రావు ను ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రశంసించారు. ఈ సందర్భంగా కమిషనర్ చేతుల మీదుగా జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి డిఐఈఓ చేస్తున్న కృషిని కమిషనర్ కృష్ణ ఆదిత్య కొనియాడారు. జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ గా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే వృత్తి విద్య విభాగంలో భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమస్థానం సాధించడం లో డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వర రావు కృషి ఎనలేనిదని కమిషనర్ కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆకాంక్షించారు. , భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తోపాటు అధ్యాపకులు సంపత్ కుమార్ , పద్మావతి,స్వరూప ,ఉమాలక్ష్మి ,ఆనంద్ బాబు , బాలకృష్ణ ,శ్రీనివాస రావు , రత్నం , గరుడాచలం, భూక్యా మాన్ సింగ్,లక్ష్మి ప్రసన్న , హేమలత , సోమేశ్ లు ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలిపారు

# డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మిద్దాం .



**సీకే న్యూస్ జూన్ 26 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డే ఆఫ్ డ్రగ్ అబ్యూస్ అండ్ హ్యూమన్ ట్రాఫికింగ్ 26 జూన్ పురస్కరించుకొని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు రామకృష్ణ సమన్వయకర్తగా విద్యార్థులకు "అవగాహన శిబిరం "నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ , మత్తు పదార్థాలైన గంజాయి , హెరాయిన్ ,కోకా ఇన్, మద్యపానం, ధూమపానం లాంటి సేవనం వల్ల ఎన్నో శారీరక, మానసిక ,సామాజిక ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్య జీవితాన్ని నాశనం చేసుకుంటున్నా రన్నారు. కావున ,యువత డ్రగ్స్ బారిన పడకుండా మత్తులో జీవనాలు ముగిపాలు చేసుకోకుండా డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, పద్మజా, రాజమ్మ ,కిరణ్మయి ప్రసన్న, రమ్యశ్రీ ,తదితరులు డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలు గురించి తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో గ్రామ శాఖ సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడం జరిగింది. గొలనుకొండ సత్తమ్మ 34 వేల రూపాయలు, పబ్బు సత్తమ్మ 60 వేల రూపాయలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లింగరాజుపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ బో డీ గే నరసింహ ఆధ్వర్యంలో, ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్‌లో అప్పటి ఊపు... ఉత్సాహం ఇప్పుడెక్కడ ... ?

వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలో ఊపు ఉత్సాహం కరువైందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. సహజంగా జగన్ రాజకీయంగా ఏం మాట్లాడినా.. ఎవరిపై విమర్శలు చేసినా చాలా ఉత్సాహంగా ఉంటారు. ఉత్సాహంగా వ్యాఖ్యానిస్తారు. కానీ, తాజాగా బుధవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాత్రం ఆయన చాలా నిరుత్సాహంగా కనిపించారు. ఆయన మాట్లాడే విధానం, మాట్లాడే తీరు గమనిస్తే జగన్లో స్పష్టంగా తేడా కనిపించింది. మరి ఈ తేడా ఎందుకు వచ్చింది.. అంటే ప్రస్తుతం ఆయన చుట్టూ అనేక కేసులు ముసురుకున్నాయి. ప్రధానంగా ఆయన ఇంటి నుంచి కారును పోలీసులు తీసుకువెళ్లడంపై మానసికంగా ఆయన ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోంది. సహజంగా కేసు పెట్టి అందులో జగన్ పేరు చేర్చడంపై కంటే కూడా వ్యక్తిగతంగా ఆయన ఇంటి నుంచి కారు తీసుకెళ్లడాన్ని జగన్ కొంచెం ఫీల్ అవుతున్నారని సమాచారం. దీనికి తోడు పార్టీ నాయకుల పై వరుసగా నమోదు అవుతున్న కేసులు కూడా జగన్‌ను ఇబ్బంది పెడుతున్నాయి. పైకి గంభీరంగా ఉన్నా.. అరెస్టయిన వారిని బయటకు తీసుకురాలేని పరిస్థితి వంటి పరిణామాలు కూడా మానసికంగా జగన్ ను కుంగ తీస్తున్నాయని చెప్పాలి. సహజంగా ధైర్యం, సాహసం వంటి వాటికి జగన్ పేరును పర్యాయపదంగా చెబుతారు. కానీ, మారుతున్న కాలం.. మారుతున్న పరిస్థితులు వంటివి జగన్ను ఆ దిశగా నడిపించడంలో కాస్త వెనుకబాటు కనిపించింది. ఇదే సమయంలో నిరుత్సాహానికి కారణం కూడా అదేనని చెప్పాలి. దీనికి తోడు ఏడాది కాలంలో కూటమిలో అనైక్యత చోటు చేసుకుంటుందని అనుకున్నారు. అంతేకాదు.. ఎక్కడో ఒక చోట విభేదాలు వస్తాయని జగన్ అంచనా వేసుకున్నారు. కానీ అలా జరగలేదు. పైగా కూటమి బలంగా ఉందన్న సంకేతాలు తాజాగా జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. ఇది కూడా జగన్కు మానసిక ఆవేదనను పెంచిందని చెప్పాలి. ఎలా చూసుకున్నా రాజకీయంగా జగన్ కి ఇప్పుడు ఒక సంక్లిష్ట పరిస్థితి అయితే ఏర్పడిందనేది పరిశీలకులు చెబుతున్న మాట. అందుకే ఆయనలో ఊపు, ఉత్సాహం కొరవడిందని అంటున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## 'సుపరిపాలన' ప్రోగ్రాంకి వెళ్లుంటే వెనక్కి వచ్చేసేవాడిని.. రఘురామ కీలక వ్యాఖ్యలు

ఏడాది పాలన సందర్భంగా ఇటీవల అమరావతిలో కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, ఏపీబీజేపీ చీఫ్ పురందేశ్వరి, మంత్రి లోకేష్.. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఇదే సమయంలో.. ఈ ప్రతిష్టాత్మకమైన 'సుపరిపాలనలో తొలి అడుగు' సదస్సుకు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు! అయితే... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలకు అవమానం జరిగిందంటూ ఉండి ఎమ్మెల్యే, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... అమరావతిలో ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యేలకు అవమానం జరిగిందని ఏపీ శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు. ఈ సందర్భంగా... ప్రొటోకాల్ ఉల్లంఘన ప్రభుత్వ పెద్దలకు తెలిసే జరిగిందో.. లేదో నాకు తెలియదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కలెక్టర్ కంటే ఎమ్మెల్యే ప్రొటోకాల్ పెద్దదని తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన రఘురామ... 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ, ఎంపీని ఒక టేబుల్ వద్ద కుర్చోబెట్టారని.. మరో టెబుల్ వద్ద కార్పొరేషన్ డైరెక్టర్లతో కలిసి ఎమ్మెల్యేలను కూర్చోబెట్టారని చెప్పిన ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు... ప్రభుత్వం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొటోకాల్ నిబంధనలు పాటించలేదని అన్నారు. ఇదే సమయంలో.. ఈ ప్రభుత్వ కార్యక్రమానికి స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ను కూడా ఆహ్వానించాలని తెలిపారు. ఈ క్రమంలో... ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తానని తెలిపారు. అయితే.. ఇది మొదటి తప్పుగా భావిస్తున్నట్లు చెప్పిన ఆయన... కార్యక్రమానికి వెళ్లి ఉంటే సీటింగ్ విధానం చూసి బయటకు వచ్చేసేవాడినని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సందర్భంగా.. ఆ కారక్రమంలో తమకు అవమానం జరిగిందని చాలా మంది ఎమ్మెల్యేలు తనతో చెప్పినందుకే మాట్లాడుతున్నానని చెప్పిన రఘురామ... ప్రొటోకాల్ ఉల్లంఘన ప్రభుత్వ పెద్దలకు తెలిసే జరిగిందో.. లేదో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. దీంతో.. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి!


## పార్లమెంట్ కాదు.. రాజ్యాంగమే సుప్రీం.. తేల్చిచెప్పిన చీఫ్ జస్టిస్



భారత ప్రజాస్వామ్య పునాదులైన శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల్లో ఏది అత్యున్నతం..?? దేశ పార్లమెంటు, సుప్రీం కోర్టు.. వీటిలో ఏది అత్యున్నతం..? రాజ్యాంగం.. పార్లమెంటు.. వీటిలో ఏది ప్రధానం..? అనేకసార్లు ఇలాంటి చర్చ వచ్చింది. పలు సందర్భాల్లో తీవ్ర సంఘర్షణ కూడా తలెత్తింది. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు.

ఇటీవలే దేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు జస్టిస్ బీఆర్ గవాయ్. మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ గవాయ్... దేశంలో రాజ్యాంగమే అత్యుత్తమం అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలోని మూడు వ్యవస్థలు (శాసన, న్యాయ, కార్యనిర్వాహక) దీనికిందే పనిచేస్తాయని కుండబద్దలు కొట్టారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్ పై సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, రాజ్యాంగాన్ని సవరించేందుకు మాత్రమే పార్లమెంట్ కు అధికారాలు ఉనాయని... రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం మార్చేందుకు అధికారం లేదని స్పష్టం చేశారు. భారత ప్రజాస్వామ్యంలో శాసన (పార్లమెట్-అసెంబ్లీ), న్యాయ (కోర్టులు), కార్యనిర్వాహక (అధికార) వ్యవస్థలు ఉండగా.. నాలుగో వ్యవస్థగా మీడియాను పేర్కొంటారు. మొదటి మూడు వ్యవస్థలలో ఏది అత్యున్నతం అనే చర్చ తరచూ వస్తున్న సంగతిని జస్టిస్ గవాయ్ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే పార్లమెంటే అత్యున్నతం అని చాలామంది అంటారని.. రాజ్యాంగమే అత్యున్నతం అని, మిగతా మూడు విభాగాలు దానికిందనే పనిచేస్తాయని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. రాజ్యాంగం కిందనే విధులు నిర్వర్తిస్తున్నామని న్యాయమూర్తులు ఎప్పుడూ గుర్తుంచుకోవాలని తేల్చిచెప్పారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం అని.. అధికారంతో పాటు బాధ్యతలు కూడా ఉన్నట్లు గుర్తించాలని స్పష్టం చేశారు. జడ్జిలు స్వతంత్రంగా ఆలోచించాలని.. తీర్పుల గురించి ప్రజలు ఏం అనుకుంటున్నారు? అనేది కాదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

# తెరపైకి 48వ వర్గం బ్లడ్ గ్రూప్... ఏమిటీ 'గ్వాడా నెగిటివ'?



సాధారణంగా ఏ, బీ, ఏబీ, ఓ రకాల బ్లడ్ గ్రూప్స్ ని మాత్రమే ఎక్కువగా చూసే ప్రపంచంలో సరికొత్త రక్త వర్గం తెరపైకి వచ్చింది. సుమారు 15 సంవత్సరాల పరిశోధన తర్వాత ఫ్రెంచ్ శాస్త్రవేత్తలు 48వ రక్త గ్రూపు వ్యవస్థను కనుగొన్నారు. ఈ కొత్త రక్త వర్గానికి "గ్వాడా నెగిటివ్" అని నామకరణం చేశారు. ఈ పేరు దాని మూలం యొక్క సారాంశాన్ని ప్రతిబింబిస్తుందని అంటున్నారు. అవును... శాస్త్రవేత్తలు తాజాగా ఒక కొత్త బ్లడ్ గ్రూప్ ను గుర్తించారు. ఫ్రెంచ్ మహిళలో ఈ కొత్త రకం రక్త వర్గాన్ని గుర్తించారు. ఆపరేషన్ కు ముందు చేసే రెగ్యులర్ పరీక్షల కోసం ఆమె రక్తనమూనాలను సేకరించి, పరీక్షించగా.. అందులో గతంలో ఎన్నడూ చూడని కొత్త వ్యత్యాసాలు కనిపించాయని అంటున్నారు. ఇదంతా తొలుత 2011లోనే ప్రారంభమైంది.

వివరాల్లోకి వెళ్తే... ఫ్రాన్స్ దేశంలోని గ్వాడెలోప్ ప్రాంతానికి చెందిన మహిళ, పారిస్ లో నివసిస్తుంది. 2011లో ఆపరేషన్ కోసం ఆస్పత్రికి వెళ్లిన 54 ఏళ్ల మహిళకు సాధారణ వైద్యపరీక్షల కోసం బ్లడ్ తీశారు. ఆ బ్లడ్ శాంపుల్స్ ని పరీక్షించిన వైద్యులకు అది అసాధారణంగా కనిపించింది. ఈ బ్లడ్ గ్రూప్, ఇతర సాధారణ బ్లడ్ గ్రూప్స్ తో ఏమాత్రం సరిపోలడం లేదు. అదేవిధంగా... ఈ రక్త వర్గంలోని యాంటీ బాడీస్ ఏ రక్తవర్గంలోనూ ఇప్పటి వరకు గుర్తించలేదు. దీంతో... ఈ అసాధారణ రక్త వర్గాన్ని గుర్తించిన వైద్యులు.. పరిశోధనల కోసం బ్లడ్ శాంపిల్స్ ను సేవ్ చేసి పెట్టారు. ఈ క్రమంలో ఎన్నో పరిశోధనలు చేసినప్పటికీ సుమారు 8 ఏళ్లపాటు ఎలాంటి ఫలితం రాలేదు. అయితే.. 2019లో మళ్లీ పరిశోధన ప్రారంభించారు. అప్పటికి అడ్వాన్స్ టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో, దాని సహాయంతో పరిశోధన మళ్లీ ప్రారంభించారు. ఇందులో భాగంగా... హై క్వాలిటీ త్రోపుట్ డీ.ఎన్.ఏ సీక్వెన్సింగ్ సహాయంతో శాస్త్రవేత్తలు మళ్లీ రీసెర్చ్ మొదలుపెట్టారు. ఈ సమయంలో... ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉన్న బ్లడ్ గ్రూప్స్ లో లేనటువంటి కొత్తరకం జెనిటిక్ మ్యుటేషన్ ను ఇందులో గుర్తించారు.

ఈ సందర్భంగా... సదరు మహిళ పేరెంట్స్ ఇద్దరూ అరుదైన జన్యువులను కలిగి ఉన్నారని.. ఆ అరుదైన జన్యువులే ఆమెకు వచ్చాయని.. ఈ క్రమంలో జెనిటిక్ మ్యూటేషన్ వల్ల అరుదైన రక్తవర్గం వచ్చిందని శాస్త్రవేత్తలు కనిపెట్టారు. ఈ సందర్భంగా దీనికి 'గ్వాడా నెగిటివ్' అని నామకరణం చేశారు.

కాగా... ప్రపంచంలో ఇప్పటి వరకు మొత్తం 47 రకాల బ్లడ్ గ్రూప్స్ ను అధికారికంగా

గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా శాస్త్రవేత్తలు 48వ రకం బ్లడ్ గ్రూప్ ను గుర్తించారు. ఈ మేరకు ఫ్రెంచ్ బ్లడ్ ఎస్టాబ్లిష్ మెంట్.. 48వ రక్తవర్గాన్ని గురించినట్లు అధికారికంగా ప్రకటించింది. ఇటీవలే ఈ బ్లడ్ గ్రూప్ కు ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ బ్లడ్ ట్రాన్స్ఫ్యూజన్ (ఐ.ఎస్.బీ.టీ) గుర్తింపు లభించింది.

# టూవీలర్లకు టోల్ ఫీజు ప్రచారం: కేంద్ర మంత్రి గడ్కరీ సంచలన ప్రకటన

జులై 15 నుండి నేషనల్ హైవేలపై టూవీలర్లకు కూడా టోల్ ఫీజు వసూలు చేస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో, కొన్ని వార్తాపత్రికలలో వస్తున్న వార్తలను కేంద్ర రహదారులు.. రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గట్టిగా ఖండించారు. ఈ ప్రచారం అవాస్తవం అని, ప్రజలు ఆందోళన చెందవద్దని ఆయన స్పష్టం చేశారు.

**ప్రచారంపై వివరణ**

గత కొన్ని రోజులుగా నేషనల్ హైవేలపై ద్విచక్ర వాహనాలకు కూడా టోల్ వసూలు చేస్తారన్న వార్తలు విపరీతంగా ప్రచారంలో ఉన్నాయి. ఈ వార్తలు ప్రజలలో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులలో తీవ్రమైన ఆందోళనను రేకెత్తించాయి. ఇంధన ధరలు ఇప్పటికే భారంగా మారిన నేపథ్యంలో టోల్ ఫీజు భారం మరింత పెరగనుందని చాలామంది ఆందోళన చెందారు. అయితే, ఈ వార్తలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తక్షణమే స్పందించి, వాటిని పూర్తిగా ఖండించారు.

**గడ్కరీ ప్రకటన**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మీడియాతో మాట్లాడుతూ "టూవీలర్లకు టోల్ ఫీజు వసూలు చేయాలని ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ద్విచక్ర వాహనాలకు టోల్ ఫీజు నుండి పూర్తి మినహాయింపు కొనసాగుతుంది" అని స్పష్టంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో ద్విచక్ర వాహనదారులకు పెద్ద ఊరట లభించింది. టోల్ వసూలుకు సంబంధించి వస్తున్న వార్తలు కేవలం వదంతులు మాత్రమేనని, వాటిని నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు.



**పూర్వపు విధానం కొనసాగింపు**

భారతదేశంలో ద్విచక్ర వాహనాలకు నేషనల్ హైవేలపై టోల్ ఫీజు నుంచి ఎప్పుడూ మినహాయింపు ఉంది. ఈ మినహాయింపు కొనసాగుతుందని గడ్కరీ మరోసారి ధ్రువీకరించారు. హైవేలపై ద్విచక్ర వాహనాలకు ప్రత్యేకంగా లేన్లు ఉండకపోవడం, వాటి వేగం , భద్రత దృష్ట్యా ఈ మినహాయింపును అందిస్తున్నారు. చిన్న తరహా వాహనాలు.. సామాన్య ప్రజల ప్రయాణ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ విధానం అమలులో ఉంది.

**ప్రచారాల పట్ల జాగ్రత్త**

సామాజిక మాధ్యమాలలో తప్పుడు సమాచారం , వదంతులు చాలా వేగంగా వ్యాపిస్తున్నాయి. ఇటువంటి ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నితిన్ గడ్కరీ పరోక్షంగా సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన అధికారిక సమాచారం కోసం విశ్వసనీయ వర్గాలను మాత్రమే అనుసరించాలని ఆయన పరోక్షంగా తెలిపారు. తప్పుడు వార్తలను నమ్మి ఆందోళన చెందవద్దని, ఏదైనా కొత్త విధానం అమలైనట్లయితే, ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తుందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టమైన ప్రకటనతో టూవీలర్లకు టోల్ ఫీజు వసూలు అంశంపై నెలకొన్న గందరగోళం తొలగిపోయింది. ద్విచక్ర వాహనదారులకు టోల్ భారం ఉండదని, ప్రస్తుత మినహాయింపు కొనసాగుతుందని మరోసారి స్పష్టమైంది. భవిష్యత్తులో ఇటువంటి అవాస్తవ ప్రచారాలపై ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

# వలసదారులపై మరింత కఠిన చర్యలు.. ట్రంప్ నెక్స్ట్ నిర్ణయం ఏమిటంటే..?

పన్నెండు రోజుల పాటు పశ్చిమాసియాను రగిలించేసిన ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య జరిగిన భీకర యుద్ధం ముగిసిన సంగతి తెలిసిందే. ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించడంతో వాతావారణం చల్లబడింది. దీంతో యుద్ధం ముగిసిందంటూ డొనాల్డ్ ట్రంప్ పలు పోస్టులు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి స్పందించిన ఆయన.. మళ్లీ యుద్ధం రావొచ్చేమో అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

అవును... ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య యుద్ధం ముగిసి రెండు రోజులు కావొస్తుంది. పశ్చిమాసియా ఇప్పుడిప్పుడే కాస్త ప్రశాంత వాతావరణంలోకి అడుగుపెడుతోంది. ఈ సమయంలో ఇజ్రాయెల్, ఇరాన్ తో తాను చర్చలు జరిపానని.. అవి రెండూ ప్రస్తుతానికి అలిసిపోయాయని.. అయితే మళ్లీ యుద్ధ బహుశా ఏదో ఒకరోజు రావొచ్చని.. త్వరలోనే యుద్ధం మళ్లీ ప్రారంభం కావొచ్చని ట్రంప్ అన్నారు.

దీంతో... ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇజ్రాయెల్ అయితే ట్రంప్ కు చెప్పకుండా ఏ పనీ చేయకపోవచ్చు. అయితే.. ఇరాన్ ఎప్పుడు ఏమి చేస్తుందో ట్రంప్ గిల్లుడును బట్టి, ఆంక్షలను బట్టి ఉంటుందని.. ఆ ఉద్దేశ్యంలోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని అంటున్నారు పరిశీలకులు. పైగా.. ఇరాన్ తో చర్చలవేళ ఇది ఓ బెదిరింపు హింట్ అయ్యికూడా ఉండొచ్చని చెబుతున్నారు.

ఈ సందర్భంగా ఇరాన్ తో అణు చర్చల అంశాన్ని మరోసారి ప్రస్తావించారు ట్రంప్. ఇందులో భాగంగా... వచ్చే వారం టెహ్రాన్ తో అణు చర్చలు జరుపుతామని.. అణ్వాయుధాలు తయారుచేయాలన్న ఆశయాన్ని వదిలేసేలా ఇరాన్ తో ఒప్పందం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఇదే సమయంలో.. ఇరాన్ పై అమెరికా దాడుల వల్లే పశ్చిమాసియాలో యుద్ధానికి త్వరగా ముగింపు పడిందని ఆయన అన్నారు. పైగా... తన నిర్ణయంతో అందరికీ విజయం లభించిందని ట్రంప్ వ్యాఖ్యానించడం గమనార్హం. మరోవైపు.. ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించే అవకాశాలున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇందులో భాగంగా... ప్రస్తుతం ఇరాన్ పునర్నిర్మాణానికి ఆర్థిక వనరులు కావాలని.. ఈ సమయంలో ఆ దేశం కోలుకునేలా మద్దతు ఇవ్వడం కోసం కొన్ని ఆంక్షలను సడలించే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని ట్రంప్ వెల్లడించారు.




**ఇరాన్ నష్టంపై సీఐఏ క్లారిటీ!:**

ఇరాన్ లోని అణుకేంద్రాలపై ఇజ్రాయెల్ దాడివల్ల పెద్ద నష్టం ఏమీ జరగలేదని ఒకరంటే.. రెండు మూడు నెలల్లో ఇరాన్ మళ్లీ పని మొదలుపెడుతుందని మరొకరు అన్నారు. అయితే... ఇప్పట్లో ఇరాన్ తేరుకోలేదని అమెరికా, ఇజ్రాయెల్ లు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీ.ఐ.ఏ) ఓ ప్రెస్ నోట్ విడుదల చేసింది.

ఇందులో భాగంగా... ఇటీవల జరిగిన దాడుల్లో ఇరాన్ అణు కార్యక్రమం తీవ్రంగా దెబ్బతిన్నట్లు నమ్మకమైన ఇంటెలిజెన్స్ విభాగం ఒకటి వెల్లడించిందని.. మరిన్ని వివరాలను తాము సేకరించి పాలకులకు అందిస్తామని.. అమెరికా ప్రజలకూ తెలియజేస్తామని.. జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశం కావడంతో పూర్తిగా పారదర్శకంగా వ్యవహరిస్తామని సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్ క్లిఫ్ ప్రెస్ నోట్లో పేర్కొన్నారు.

**మరోసారి క్లారిటీ ఇచ్చిన ట్రంప్:**

ఇదే విషయంపై ట్రంప్ నాటో సదస్సు వేదికగా మరోసారి క్లారిటీ ఇచ్చారు. ఇందులో భాగంగా.. ఇజ్రాయెల్ మనుషులు అక్కడికి వెళ్లి పరిశీలించి పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిపారని.. ఇప్పుడు ఇజ్రాయెల్ దానిపై ఓ నివేదిక తయారుచేస్తోందని.. పూర్తిగా ధ్వంసమైందని వారు చెప్పడంతోపాటు.. తాను కూడా నమ్ముతున్నానని.. అక్కడ (ఇరాన్ అణు కేంద్రాల్లో) ఏదీ మిగిలే అవకాశం లేదని ట్రంప్ పేర్కొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# పక్షే కదా అని తీసిపారేయొద్దు... మనుషుల్ని వేటాడుతుంది!

- ఆఫ్రికా అడవుల్లో నివసించే క్రౌన్డ్ ఈగిల్
- చారిత్రక ఆధారాల ప్రకారం మనుషులను వేటాడిన ఏకైక పక్షి ఇదే
- కోతులు, జింకలను సైతం వేటాడగల శక్తివంతమైన పక్షి
- పురాతన మానవ శిలాజంపై దీని గోళ్ల గుర్తులు ఫోరెన్సిక్ సాక్ష్యం
- అటవీ నిర్మూలన, మానవ చర్యల వల్ల ప్రస్తుతం ప్రమాదంలో ఈ పక్షి జాతి



సాధారణంగా మనుషులకు ప్రమాదక రమైన జంతువుల గురించి మాట్లాడేటప్పుడు పక్షుల ప్రస్తావన చాలా అరుదుగా వస్తుంది. కానీ, ఆఫ్రికాలోని సబ్-సహారన్ ప్రాంతపు దట్టమైన అడవుల్లో ఈ అభిప్రాయాన్ని తలకిందులు చేసే ఒక పక్షి ఉంది. అది చాలా శక్తివంతమైనది, నిశ్శబ్దంగా వేటాడుతుంది, కోతులు, జింకలు వంటి జంతువులతో పాటు, కొన్ని భయానక సందర్భాల్లో మనుషులను కూడా వేటాడగలదు. ఈ పక్షిని క్రౌన్డ్ ఈగిల్ లేదా ఆఫ్రికన్ క్రౌన్డ్ ఈగిల్ అని పిలుస్తారు. కళేబరాలను తినే ఇతర జాతుల పక్షులకు లేదా ఆకాశంలో స్వేచ్ఛగా విహరించే పెద్ద గద్దలకు ఇది భిన్నమైనది. క్రౌన్డ్ ఈగిల్ అడవుల్లో జీవించే ఒక భయంకరమైన, వ్యూహాత్మక వేటగాడు. దశాబ్దాలుగా సేకరించిన ఆధారాల ప్రకారం, మనుషులను వేటాడినట్లు నిర్ధారణ అయిన ఏకైక పక్షిగా ఇది తన తోటి గద్దల నుంచి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇది కేవలం కట్టుకథ లేదా నిద్రపుచ్చే కథ కాదు, వాస్తవ ఫోరెన్సిక్ పరిశోధనలు, శాస్త్రీయ అధ్యయనాలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి.

**ఆఫ్రికాలోనే అత్యంత శక్తివంతమైన పక్షి**

సబ్-సహారన్ ఆఫ్రికాలోని దట్టమైన అరణ్యాలలో, క్రౌన్డ్ ఈగిల్ ఒక భయంకరమైన వేటగాడిగా పేరుపొందింది. ఇది ఆ ఖండంలోని అతిపెద్ద పక్షి కానప్పటికీ, అత్యంత శక్తివంతమైనదిగా పరిగణించబడుతుంది. ఈ పక్షి 3 నుంచి 5 కిలోగ్రాముల బరువు ఉంటుంది, రెక్కల విస్తీర్ణం 6 అడుగులకు పైగా ఉంటుంది. దీని అసలు బలం దాని మందపాటి కాళ్లు, శక్తివంతమైన పదునైన గోళ్లలో ఉంది. ఈ గోళ్లు ఎంత బలమైనవంటే, ఒక్క దెబ్బతో ఎర యొక్క పుర్రెను లేదా వెన్నెముకను చితకగొట్టగలవు. ఈ సామర్థ్యమే క్రౌన్డ్ ఈగిల్ ను పర్యావరణ వ్యవస్థలో అగ్రశ్రేణి వేటగాడిగా నిలబెడుతుంది.

**ఆహారం మరియు వేటాడే తీరు**

క్రౌన్డ్ ఈగిల్స్ సాధారణంగా కోతులు, డుయికర్‌ల వంటి చిన్న జింకలను వేటాడుతాయి. దట్టమైన అడవులను ఇవి ఇష్టపడతాయి, అక్కడ నిశ్శబ్దంగా కూర్చుని, ఆకస్మిక దాడులు చేస్తాయి. ఎరను పట్టుకున్న తర్వాత, దానిని చెట్లపైకి తీసుకువెళతాయి. కొన్నిసార్లు సజీవంగా ఉన్నప్పుడే తీసుకెళ్లి, అక్కడే తింటాయి లేదా తరువాత తినడానికి నిల్వ చేసుకుంటాయి. ఇతర పక్షుల్లా కళేబరాలను తినడం లేదా చిన్న జంతువులను వేటాడటంలా కాకుండా, క్రౌన్డ్ ఈగిల్ పెద్ద, కండలు తిరిగిన జంతువులను లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ లక్షణం అడవిలోని చాలా ఇతర వేట పక్షుల నుండి దీనిని వేరు చేస్తుంది.

**ఫోరెన్సిక్ ఆధారాలు వెల్లడించిన భయానక నిజం**

1920లలో, మానవ పరిణామ శాస్త్రవేత్త రేమండ్ డార్ట్ దక్షిణాఫ్రికాలో 'టాంగ్ చైల్డ్' అని పిలువబడే ఒక తొలినాటి మానవ చిన్నారి శిలాజ పుర్రెను కనుగొన్నారు. శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచింది కేవలం శిలాజం వయస్సు మాత్రమే కాదు, దానిపై ఉన్న డ్యామేజి కూడా. డార్ట్ ప్రకారం, పుర్రెపై ఉన్న గాట్లు ఆధునిక క్రౌన్డ్ ఈగిల్ గోళ్లతో చేసిన గుర్తులతో కచ్చితంగా సరిపోలాయి. ఈ పక్షులు తొలినాటి మానవులను వేటాడి ఉండవచ్చనడానికి ఇది మొదటి ఫోరెన్సిక్ ఆధారాలలో ఒకటిగా నిలిచింది.

**మనుషులను వేటాడే ఏకైక పక్షి**

చాలా పక్షులు తమ గూళ్లను రక్షించుకోవడానికి మనుషులపైకి దూకుతాయి, కానీ క్రౌన్డ్ ఈగిల్ ప్రత్యేకమైనది. ఇది నిజానికి మానవ పిల్లలను వేటాడినట్లు నిర్ధారిత కేసులు ఉన్నాయి. ఈ సంఘటనలు చాలా అరుదు అయినప్పటికీ వాస్తవమైనవి. దీంతో క్రౌన్డ్ ఈగిల్ తన సహజ వేట ప్రవర్తనలో మనుషులను కూడా చేర్చిన ఏకైక పక్షిగా నిలిచింది.

**ప్రమాదంలో ప్రాణాంతక వేటగాడు!**

ఇంతటి భయంకరమైన స్వభావం ఉన్నప్పటికీ, క్రౌన్డ్ ఈగిల్ ఇప్పుడు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతిగా మారింది. అటవీ నిర్మూలన, మానవ విస్తరణ దాని ఆవాసాలను వేగంగా తగ్గిస్తున్నాయి. వేటాడటానికి, గూళ్లు కట్టుకోవడానికి పెద్ద, నిశ్శబ్దమైన అడవులపై ఆధారపడటం వల్ల, ఈ మార్పులు దాని మనుగడపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో, భయంతో స్థానికులు ఈ గద్దను చంపుతున్నారు. విచారకరంగా, చాలా మంది దీనిని పర్యావరణ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగంగా కాకుండా ప్రమాదకరమైనదిగా చూస్తున్నారు. పరిరక్షణ ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, తక్షణ చర్యలు తీసుకోకపోతే, ఈ శక్తివంతమైన పక్షి అడవి నుంచి నిశ్శబ్దంగా అదృశ్యమయ్యే ప్రమాదం ఉంది.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.



**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ నూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.


**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# అలా అయితే పవన్‌తో రౌడీ పోటీపడాల్సిందే?





టాలీవుడ్ నుంచి త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతున్న క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ హరి హర వీరమల్లు, కింగ్ డమ్. పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న %-%హరి హర వీరమల్లు%-% ఆయన నటిస్తున్న తొలి ప్యాన్ ఇండియా మూవీ, అలాగే పవన్ నటిస్తున్న తొలి పీరియాడిక్ ఫిల్మ్. ఈ మూవీ గత కొంత కాలంగా వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. క్రిష్‌తో పాటు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

జనవరి 14, 2022న ముందు ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ అది కుదరలేదు. అప్పటి నుంచి ఈ సినిమా రిలీజ్ నిరవధికంగా వాయిదా పడుతూ వస్తోంది. జూన్ 12న ఫైనల్‌గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ అది కూడా వాయిదాపడింది. ఇప్పుడు కొత్త డేట్ వినిపిస్తోంది. ఈ మూవీని జూలై 18న రిలజ్ చేస్తారని, లేదా జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక ఇదే తరహాలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన పాన్ ఇండియా మూవీ -కింగ్‌డమ్ - వరుసగా వాయిదాపడుతూ వస్తోంది. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై విజయ్ దేవరకొండ భారీ అంచనాలే పెట్టుకున్నాడు. -లైగం - ఫ్లాపుతో కొత్త నిరాశకు గురైనా ఈ సినిమాతో మళ్లీ బౌన్స్ బ్యాక్ కావాలనే గట్టి నమ్మకంతో ఉన్నాడు. అయితే వివిధ కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ వరుసగా పోస్ట్ పోన్ అవుతూ అందిరిని షాక్‌కు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీని జూలై 25న మేకర్స్ రిలీజ్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. %-%హరి హర వీరమల్లు - జూలై 18న వస్తే ఓకే కానీ అదే జూలై 25న థియేటర్లలోకి వస్తేనే అసలు సమస్య మొదలవుతుందని, అది -కింగ్‌డమ్ -కు తీవ్ర ఇబ్బందిని కలిగించి వసూళ్లపై ప్రభావాన్ని చూపుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. వారం గ్యాప్‌తో రెండు భారీ సినిమాలు రిలీజ్ కావడం కూడా బాక్సాఫీస్ ని ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో ఇరు సినిమాల మేకర్స్ ఆలోచించుకుంటే మంచిదని అభిమానులు కోరుకుంటున్నారు.




అలియా భట్ కేన్స్ 2025లో గూచీ చీర మరియు పాత హాలీవుడ్ శోభను చంపింది



ఆకాంక్ష శర్మ గ్లామర్ మరియు గ్రేస్ ప్రసరిస్తుంది

# జాన్వి అక్కడ బిజీ అవ్వాలని చూస్తుందా..?



శ్రీదేవి తనయురాలు జాన్వి కపూర్ బాలీవుడ్ లో తన మార్క్ నటనతో ఆడియన్స్ ని ఆకట్టుకుంటుంది. హిందీలోనే కాదు తన మదర్ లానే సౌత్ సినిమాల్లో కూడా రాణించాలని అనుకున్న జాన్వి కపూర్ ఎన్ టీ ఆర్ దేవర తో తెలుగు ఎంట్రీ ఇచ్చింది. కొరటాల శివ డైరెక్షన్ లో తెరకెక్కిన దేవర సినిమాలో తంగం పాత్రలో జాన్వి కపూర్ ఆకట్టుకుంది. సినిమాలో అమ్మడి గ్లామర్ కి తెలుగు ఆడియన్స్ పడిపోయారని చెప్పొచ్చు. ఐతే జాన్వి కపూర్ దేవర తర్వాత దేవర 2 చేయాల్సి ఉంది.

ఐతే ఈలోగా రాం చరణ్ పెద్ది ఆఫర్ అందుకుంది. బుచ్చి బాబు డైరెక్షన్ లో చరణ్ లీడ్ రోల్ లో చేస్తున్న పెద్ది సినిమా సంథింగ్ స్పెషల్ గా రానుంది. ఈ సినిమా విషయంలో జాన్వి కపూర్ చాలా కాన్ ఫిడెంట్ గా ఉంది. ఐతే దేవర సినిమా చేసినా కూడా జాన్వికి ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. ఆ సినిమాలో ఆమెను కేవలం గ్లామర్ షోకి మాత్రమే అన్నట్టుగా చూపించారు. ఐతే పెద్ది విషయంలో అలాంటి తప్పు జరగకూడదని ఫిక్స్ అయ్యింది. అందుకే అమ్మడు ఈ పాత్రని ఎంపిక చేసుకుంది. ఇదిలా ఉంటే సౌత్ సినిమాల మీద ఫోకస్ తో అక్కడ బాలీవుడ్ లో అవకాశాలు మిస్ అవుతున్నాయని భావిస్తున్న జాన్వి కపూర్ ఇక మీదట అక్కడే ఫోకస్ చేయాలని ఫిక్స్ అయ్యిందట. ఎంత చేసినా సౌత్ లో గ్లామర్ కన్నా యాక్టింగ్ తోనే ఇంప్రెస్ చేయాల్సి ఉంటుంది. ఐతే అలాంటి పాత్రలు పడితేనే కానీ జాన్వికి ఇక్కడ సూపర్ స్టార్ డం వచ్చే అవకాశం ఉండదు. అందుకే సౌత్ సినిమాలు అడపాదడపా చేసినా తనకు అనుకువగా ఉండే హిందీ సినిమాలే చేస్తే బెటర్ అని భావిస్తుందట జాన్వి కపూర్. ప్రస్తుతం అమ్మడు పెద్ది సినిమాతో పాటు రెండు బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి పరం సుందరి కాగా మరొకటి సన్నీ సంస్కారి కి తులసి కుమారి సినిమా చేస్తుంది. ఈ రెండు సినిమాలతో మరోసారి బాలీవుడ్ లో తన సత్తా చాటాలని చూస్తుంది జాన్వి కపూర్. ఐతే తెలుగులో మాత్రం పెద్ది హంగామా బాగుండగా ఆ సినిమా సక్సెస్ ఐతే మళ్లీ తెలుగు ఇంకా సౌత్ పరిశ్రమల నుంచి జాన్వి కపూర్ కి ఛాన్స్ లు వచ్చే వీలుంటుంది.